





DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, ఫిబ్రవరి 1, 2026

## ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలి

- బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశం

4 లో





# మేడారంలో మెరిసిన ఐపీఎస్





### జాతరలో ఆమె నృత్యం అదుర్స్

- సోషల్ మీడియాలో వసుంధర మేడం వైరల్
- ఖాకీ యూనిఫామ్‌లో ఖతర్నాక్ డాన్స్...
- "మేడారం మోనాలిసా" అంటూ వైరల్!
- సీతక్కతో కలిసి స్టెప్పులేసిన మహిళా అధికారి...
- ఖమ్మం జిల్లాలో ఏసీపీగా విధులు
- మేడారం జాతరలో మేడమే హైలైట్

3 లో

జాతరలో ఖాకీ యూనిఫామ్‌లో ఓ అధికారిణి చేసిన డాన్స్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరలో దేవతల గద్దెపైకి చేరుకునే సందర్భంగా జరిగిన ఘట్టంలో... ఆమె స్టెప్పులు చూసి అందరి చూపు ఆమెవైపు తిరిగింది. డోలు, వాయిద్యాల మధ్య ఆదివాసీలతో కలిసి నృత్యం చేసిన ఆ ఖాకీ అధికారి ఎవరో తెలియక... "మేడారం మోనా లిసా" అంటూ సోషల్ మీడియాలో చమత్కారంగా పిలిచారు. దేవతలను కన్నెపల్లి నుంచి తీసుకొచ్చే సమయంలో భద్రతా విధుల్లో పాల్గొన్న పోలీసు అధికారులు... మంత్రి సీతక్కతో కలిసి నృత్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఓ మహిళా అధికారి వేసిన డాన్స్ స్టెప్పులు అందరిని ఆకట్టుకున్నాయి. ఆమె ఎవరో కాదు.. వసుందర యాదవ్ ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో తన స్వగ్రామం ఉద్యోగరీత్యా ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లికి వచ్చారు. ప్రస్తుతం ఆమె ఐపీఎస్ అధికారిణిగా పనిచేస్తూ ఏసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

- ఏటూరునాగారం క్రైం, (డిడి9 వార్త)

## మేడారానికి ట్రాఫిక్ నియంత్రణ ఏది?

- భక్తుల ఆగ్రహం
- తాడ్వాయి–మేడారం అడవిలో కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్...!
- ఒక వాహనం ఆగితే.. గంటల తరబడి వాహనాలు నిలిచిపోతాయి !
- శనివారం మేడారం సమీపంలోనే ఆగిన వందల బస్సులు!
- పోలీసుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం!
- రాత్రివేళ అడవిలో పిల్లలతో అవస్థలు.. ఎవరు బాధ్యత?

8 లో





"వెళ్లొస్తవమ్మా... దీవించవమ్మా..." అంటూ లక్షలాది మంది భక్తులు సమ్మక్క–సారలమ్మ దేవతలకు శనివారం వీడ్కోలు పలికారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగిన మేడారం మహాజాతర శనివారం దేవతల వనప్రవేశంతో ఘనంగా ముగిసింది. 28, 29, 30, 31 తేదీల్లో నిర్వహించిన ఈ మహాజాతర తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా విశేష ఆకర్షణగా నిలిచింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ తదితర రాష్ట్రాల నుంచి వేలాది వాహనాల్లో భక్తులు తరలివచ్చి దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ప్రముఖులు పెద్ద ఎత్తున రావడం ఇదే తొలిసారి అని స్థానికులు పేర్కొన్నారు. దేవతలను స్మరించుకుని తరించిపోయారు.

ఏటూరునాగారం క్రైం, జనవరి 30,(డీడీ9 వార్త )

# వన దేవతలు వన ప్రవేశం

### సమ్మక్కను చిలకలగుట్టకు తరలించిన పూజారులు!

- సారలమ్మ కన్నెపల్లి గుడికి చేరిక!
- పగిడిద్దరాజు పూనుగొండ్లకు..
- గోవిందరాజు కొండాయికి
- ప్రత్యేక పూజలతో దేవతలకు ఘన వీడ్కోలు!
- అంగరంగ వైభవంగా మేడారం మహాజాతర!



7 లో






## ఎనిమిదోవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ రెహానా కు భారీ మెజార్టీతో విజయం అందించాలి – ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట: జనవరి31( డిడి 9వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో ఎనిమిదోవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ రెహానా గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా మున్సిపాలిటీని నడిపించేందుకు ఈ ఎన్నికలు కీలకమని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ 8వ వార్డులో ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి వీధి, ప్రతి గల్లీ సందర్శిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి మాటలు వినడమే తన రాజకీయ విధానమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రచార సమయంలో వార్డు ప్రజలు త్రాగునీటి సరఫరాలో లోపాలు, సీసీ రోడ్ల లేమి, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు, వీధిదీపాల సమస్యలు, పారిశుధ్య లోపాలపై ఎమ్మెల్యేకు వివరించారు. వీటిపై స్పందించిన జారె ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలోని ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేస్తామని, 8వ వార్డుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ,**

కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితం కాని పార్టీ. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే మా లక్ష్యం. 8వ వార్డులో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే, సమస్యలను వెంటనే పరిష్కరించే నాయకత్వం అవసరం. అలాంటి నాయకురాలిగా షేక్ రెహానా నిలుస్తున్నారు. ఆమెను భారీ మెజార్టీతో గెలిపిస్తే వార్డు అభివృద్ధికి నా పూర్తి సహకారం ఉంటుంది అని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. మహిళలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు, పేదలకు గృహ సదుపాయాలు, విద్యార్థులకు విద్యా సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధానాలు



కాంగ్రెస్ పాలనలో అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ పథకాలు మరింత సమర్థంగా ప్రజలకు చేరాలంటే మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రచార కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యేతో పంచుకున్నారు. మహిళా సంక్షేమంపై కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న చర్యలకు వారు మద్దతు తెలిపారు. యువత కూడా ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. వృద్ధులు పింఛన్లు, ఆరోగ్య సేవలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, 8వ వార్డు కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు, యూత్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో వార్డు మొత్తం కాంగ్రెస్మయంగా మారింది. కార్యక్రమం ముగింపులో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఎనిమిదోవ వార్డులో షేక్ రెహానా గారికి మీరు ఇచ్చే ప్రతి ఓటు అభివృద్ధికి బలమైన పునాది అవుతుంది. అశ్వారావుపేటను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల ,పట్టణ, నాయకులు మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వనదేవతల పోరాట స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ సాధించారు

- **రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 31 (డిడి9 వార్త):**

వన దేవతల పోరాట స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, దశాబ్దకాల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, అభివృద్ధి బాటలో ముందుకు సాగిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించి, ప్రతి ముఖంలో ఆనందం నింపిన ఘనత కేసీఆర్ దేనని తెలిపారు. శనివారం గోదావరిఖనిలో జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతరలో కోరుకంటి చందర్ అమ్మవార్లను దర్శించుకున్నారు. జాతర కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..., తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా, సంతోషంగా జీవించారని గుర్తుచేశారు. రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు కష్టాలు తప్ప మరొకటి లేదని, అబద్ధ హామీలతో ప్రజలను మోసం చేసిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదేనని విమర్శించారు. రామగుండం నియోజకవర్గంలో రాక్షస పాలన కొనసాగుతోందని, అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టించారని ఆరోపించారు. చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేసి వారి జీవితాలను రోడ్డున పడేసారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా అభివృద్ధి పేరుతో కూల్చివేతలు, కమీషన్ల కోసం పాలకులు పని చేస్తున్నారని, నిజమైన అభివృద్ధి శూన్యమని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజల సమస్యలు, ఇబ్బందులు తొలగాలంటే బీఆర్ఎస్ పార్టీ మేయర్ పీఠం గెలవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతానికి శ్రీరామ రక్ష అని పేర్కొంటూ, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రామగుండం నియోజకవర్గంలోని సకల జనులపై సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల ఆశీస్సులు ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయ రెడ్డి, పి.టి. స్వామి, నడిపల్లి మురళీధర్ రావు, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత, సరోజిని, బాదె అంజలి, నారాయణదాసు మారుతి, అచ్చేవేణు, బొడ్డుపల్లి శ్రీనివాస్, కరవెద శ్రీనివాస్ రెడ్డి, తోకల రమేష్, ఆర్శనపల్లి శ్రీనివాస్, కోలుగూరి సాయి కుమార్ (చింటూ), ఇరుగురాళ్ల శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నాం టీం చేయూత

**చర్ల, జనవరి 31 (డిడి 9 వార్త)**

చర్ల మండలం మేడువాయి గ్రామానికి చెందిన సూదుల పెద్దలక్ష్మి (w/o (లేటు) సూదుల సమ్మయ్య) కు కడుపులో గడ్డ కావడంతో హైదరాబాద్ బసవతారకం ఆసుపత్రిలో క్యాన్సర్ చికిత్స పొందుతున్నారు. తన ఇద్దరు కుమార్తెలకు వివాహం చేసి పంపించివేయడంతో, ముందు వెనుక ఎవరూ లేని పరిస్థితి ప్రస్తుతం రోజువారీ మందులకు, సరైన పౌష్టికాహారం తీసుకునే స్తోమత లేనందున మీకోసం మేమున్నాం టీం ను ఆశ్రయించడంతో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన 6,600 రూపాయల అమౌంట్ ను శనివారం ఉదయం చర్లలోని మేమున్నాం కార్యాలయంలో చింతలపాటి అశోక్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ ఒంటరి మహిళను ఆదు



కోవడానికి ముందుకొచ్చిన దాతలందరికీ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రతీ ఒక్కరూ కూడా తమ బాధ్యతగా ముందుకొచ్చి ఇటువంటి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, కవ్వాల రాము, దొడ్డి సూరిబాబు, రామ్మోహన్, గద్దల నరేష్, సాయి పాల్గొన్నారు.

## ఆర్జీ–1 ఏరియాలో 87 శాతం ఉత్పత్తి సాధన

- **ఉత్పత్తి, సంక్షేమం, అభివృద్ధి వివరాలతో పత్రిక ప్రకటన విడుదల చేసిన జీఎం డి.లలిత్ కుమార్**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 31 (డిడి9 వార్త):**

తేది 31.01.2026 న ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు ఆర్జీ-1 ఏరియాకు సంబంధించిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో పత్రిక ప్రకటన విడుదల చేశారు. బొగ్గు ఉత్పత్తిలో లక్ష్య సాధన ఈ సందర్భంగా జీఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ... జనవరి-2026 మాసంలో ఉద్యోగులు, అధికారులు కలిసి కట్టుగా భద్రతతో పని చేసి 87 శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.

**యువతకు వృత్తి శిక్షణ**

తేది 03.01.2026 న తిలక్‌నగర్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా ఎం ఎస్ ఎం ఈ సౌజన్యంతో 30 మందికి ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, మరో 30 మందికి కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్‌లో 45 రోజుల వృత్తి శిక్షణ అందించి, శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

**వాహనాల అద్దె కాంట్రాక్టులు**

తేది 03.01.2026 న ఆర్జీ-1 ప్రాంతంలోని ఓసిపిలు, డిపార్ట్మెంట్ల అవసరాల కోసం యూనిట్ రేటు విధానంలో 8 వాహనాలకు కాంట్రాక్టులు, 16 మంది స్టాండ్‌బై బిడ్డర్లను ఎంపిక చేశారు.

**కంపెనీ స్థాయి హాకీ పోటీలు**

తేది 06.01.2026 న జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో సింగరేణి కంపెనీ స్థాయి హాకీ పోటీలు ప్రారంభం కాగా, విజేతలను కోల్ ఇండియాకు పంపనున్నట్లు తెలిపారు.

**ఉచిత మెడికల్ క్యాంప్**

తేది 07.01.2026 న సింగిరెడ్డిపల్లి గ్రామంలో ఆర్జీ-1 ఏరియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ప్రభావిత గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించారు.

**డైరెక్టర్ (ఈఅండ్ఎం) పర్యటన**

తేది 09.01.2026 న డైరెక్టర్ (ఈఅండ్ఎం) యం.తిరుమల రావు రామగుండం ఏరియా-1 వర్క్‌షాప్‌ను సందర్శించి భద్రత, ఉత్పత్తి, ఉద్యోగుల సంక్షేమంపై సూచనలు చేశారు.

సేవా భవన్, సేల్స్ కౌంటర్ ప్రారంభం

తేది 10.01.2026 న సింగరేణి సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎల్.మాలతీ సూర్యనారాయణ సేవా భవన్, సేల్స్ కౌంటర్ షాపులను ప్రారంభించారు.

డ్రాలు - పర్చేజ్ డిపార్ట్మెంట్

తేది 12.01.2026 న 10 టన్నుల సామర్థ్యం గల నాన్-టిప్పర్ లారీతో పాటు 5 లారీలు, మ్యాన్‌పవర్ (అన్‌స్కిల్డ్) కోసం డ్రాలు నిర్వహించారు.

సీఎం పిఎఫ్ 'ప్రయాస్' సమావేశం

తేది 13.01.2026 న జీఎం కార్యాలయంలో సీఎం పి ఎఫ్ ఆధ్వర్యంలో 5వ 'ప్రయాస్' సమావేశం నిర్వహించి, జీరో పెండెన్సీ లక్ష్యంగా చర్యలు చేపట్టారు.

**గనుల భద్రతపై అవగాహన**

అదే రోజు ఇల్లందు క్లబ్‌లో సేఫ్టీ కల్చర్ అవగాహనా సమీక్ష కార్యక్రమం నిర్వహించగా, మైన్స్ సేఫ్టీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**డా.బి.ఆర్. అంబేద్కర్ పార్క్ నిర్మాణానికి భూమిపూజ**

తేది 16.01.2026 న రూ.86 లక్షలతో నూతన డా.బి.ఆర్. అంబేద్కర్ పార్క్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**గణతంత్ర దినోత్సవ వేడుకలు**

తేది 26.01.2026 న జీఎం కార్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన**

గోదావరి నది పరివాహక ప్రాంతంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను జీఎం అధికారులతో కలిసి పరిశీలించారు.

**సేవా సమితి అమ్మవారి దర్శనం**

తేది 28.01.2026 న సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనం చేసి చీరలు, గాజులు సమర్పించారు.

**సంక్షేమ చర్యలు**

హెచ్ బి ఎల్ ఐ ఆర్ ఎస్ కింద 952 మంది ఉద్యోగులకు రూ.3.34 కోట్ల వడ్డీ చెల్లింపు

సి.పి.ఆర్.ఎం.ఎస్ కింద 6,329



మంది మాజీ ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు లబ్ధి

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు గ్రాట్యుటీ, పెన్షన్, సీఎం పిఎఫ్, ఎఫ్.బి.ఐ.ఎస్ సెటిల్మెంట్లు

2016 నుంచి ఇప్పటి వరకు 1,837 మందికి కారుణ్య ఉద్యోగాలు.

లక్ష్య సాధనకు పిలుపు

భద్రతతో, సమిష్టి కృషితో ఈ సంవత్సరం కంపెనీ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములం కావాలని జీఎం డి.లలిత్ కుమార్ కోరారు.

# మేడారంలో మెరిసిన ఐపీఎస్

- **జాతరలో ఆమె నృత్యం అదుర్స్**
- **సోషల్ మీడియాలో వసుంధర మేడం వైరల్**
- **అందరి కళ్లు... ఆమె పైనే!!**
- **ఖాకీ యూనిఫామ్‌లో ఖతర్నాక్ డాన్స్...**
- **"మేడారం మోనాలిసా" అంటూ వైరల్!**
- **సీతక్కతో కలిసి స్టెప్పులేసిన మహిళా అధికారి...**
- **దేవతలు గద్దె రాక వేళ... డోలీల మధ్య నృత్యం**
- **ఎవరో తెలియక అందరూ ఆశ్చర్యం...**
- **చివరికి తెలిసింది... ఆమె వసుందర యాదవ్!**
- **లక్నోకు చెందిన ఐపీఎస్ అధికారిణి**
- **ఖమ్మం జిల్లాలో ఏసీపీగా విధులు**
- **డ్యూటీలోనూ... డాన్స్‌లోనూ అదరగొట్టిన వసుంధర**
- **సోషల్ మీడియాలో వీడియోలు చక్కర్లు...**
- **భక్తులకే కాదు... అధికారులకూ ప్రత్యేక ఆకర్షణ!**
- **మేడారం జాతరలో మేడమే హైలైట్**

**ఏటూరునాగారం క్రైం,జనవరి 30,(డిడి9 వార్త):**
జాతరలో ఖాకీ యూనిఫామ్‌లో ఓ అధికారిణి చేసిన డాన్స్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంసమైంది. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో దేవతల గద్దెపైకి చేరుకునే సందర్భంగా జరిగిన ఘట్టంలో... ఆమె స్టెప్పులు చూసి అందరి చూపు ఆమెవైపు తిరిగింది.

డోలు, వాయిద్యాల మధ్య ఆదివాసీల తో కలిసి నృత్యం చేసిన ఆ ఖాకీ అధికారి ఎవరో తెలియక...

"మేడారం మోనా లిసా" అంటూ సోషల్ మీడియాలో చమత్కారంగా పిలిచారు.

దేవతలను కన్నెపల్లి నుంచి తీసుకొచ్చే సమయంలో భద్రతా విధుల్లో పాల్గొన్న పోలీసు అధికారులు... మంత్రి సీతక్క తో కలిసి నృత్యంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలో ఓ మహిళా అధికారి వేసిన డాన్స్ స్టెప్పులు అందరిని ఆకట్టుకున్నాయి. ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, ఆదివాసీ యువకులు తీసిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి,ఆమె ఎవరో చివరికి తెలిసింది...అందరినీ ఆశ్చర్యపరిచిన ఆ అధికారిణి మరెవరో కాదు పేరు వసుందర యాదవ్ ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో తన స్వగ్రామం ఉద్యోగరీత్యా ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లికి వచ్చారు. ప్రస్తుతం ఆమె ఐపీఎస్ అధికారిణిగా పనిచేస్తూ ఏసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**సేవలోనూ... అభివృద్ధిలోనూ ముందంజ**

వసుందర యాదవ్ విధుల్లో క్రమశిక్షణతో పాటు ప్రజలకు దగ్గరగా పనిచేస్తారని సత్తుపల్లి, మణుగూరు, పాల్వంచ, కొత్తగూడెం ప్రాంత ప్రజలు చెబుతున్నారు. పేదల కోసం పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్నారని మహిళలు, ప్రజాప్రతినిధులు ప్రశంసిస్తున్నారు.



**ఇప్పుడు మేడారం జాతరలో ఆమె కనిపించిన తీరు...**

భక్తులకే కాదు అధికారులకు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మేడారం జాతరలో ఖాకీ యూనిఫామ్‌లో మెరిసిన అధికారిణి...డాన్స్‌తో అందరిని అదరగొట్టిన వసుందర యాదవ్... ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్!!



# ముగిసిన గోదావరిఖని మినీ సమ్మక్క సారలమ్మ జాతర

- **వెళ్లి రండి సమ్మక్క సారలమ్మ తల్లి చల్లగా చూడండి మమ్మల్ని అంటూ భక్తుల మొక్కులు.**
- **జనంలో నుంచి వనంలోకి బయలుదేరుతున్న సమ్మక్క సారలమ్మ తల్లి.**

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 1:**
సుమారు మూడు రోజుల నుండి గోదావరి నది ఒడ్డున మినీ మేడారం జాతర ను తలపించిన మేడారంగా పిలవబడుతూ గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర మూడు రోజుల నుండి కిటకిటిలాడి ఈరోజు భక్తులు ముక్కులను అప్పు చెపుతూ వెళ్లి రండి అమ్మ అంటూ భక్తులు మొక్కులు అప్ప చెప్పు తున్నారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఈవో కాంతారెడ్డి, పూజా కమిటీ మోక్క రాజయ్య, ముదారి రామచందర్, మురారి నగేష్, గుండబోయిన వెంకన్న, గుండబోయిన భూమయ్య, సమ్మక్క సారలమ్మ పి ఆర్ ఓ పారుపల్లి రాజ్ లింగం,అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గద్దర్ కు ఘనంగా నివాళ్ళు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు..

- **గద్దర్ విగ్రహాన్ని పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటు చేసి గద్దర్ చౌక్ గా నామకరణం చేయాలి..**

**మంథని జనవరి 31 (డిడి 9 వార్త)**
మంథని మండలం,సూరయ్య పల్లి గ్రామ ప్రధాన కూడలిలో ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ 76 జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తాడిత పీడిత వర్గాలను తన ఆట పాట ద్వారా మేల్కొల్పి,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన విప్లవ గాయకుడు,కవి, రచయిత గద్దర్ అని కొనియాడారు.గద్దర్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని,గద్దర్ జయంతిని ప్రతి ఏడాది ఇలాగే ఘనంగా జరుపుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని పాత పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటుచేసి గద్దర్ చౌక్ గా నామకరణం చేయాలనీ కోరారు.ఈ జయంతి కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అప్పాల పోచమల్లు, సీనియర్ జర్నలిస్ట్ ఆర్ల బాపు,ఎడ్ల కిష్టయ్య, జంజర్ల శ్రీనివాస్,చిన్న మల్లయ్య,జనార్ధన్, అర్ల జ్ఞాని,జంజర్ల అమర్,జంజర్ల సుదర్శన్,అర్ల సందీప్, గొర్రెంకల సురేష్,అర్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన సంస్కృతికి జీవం పోస్తున్న ఐటీడీఏ మ్యూజియం

- **విద్యార్థుల పాఠ్యాంశాలకు మ్యూజియం సందర్శన ఎంతో దోహదం**
- **పాల్వంచ పీఎం శ్రీ జడ్పీ పాఠశాల హెచ్ఎం రమ**

**భద్రాచలం, జనవరి 31 (డిడి9 వార్త )**
అనాది కాలం నుండి నేటి వరకు గిరిజన జీవన వైవిధ్యాన్ని, వారి అపురూప కళాఖండాలను భద్రపరిచిన ఐటీడీఏ గిరిజన మ్యూజియం విద్యార్థులకు జ్ఞాన నిధిలా ఉపయోగపడుతుందని పాల్వంచ పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ పేర్కొన్నారు. శనివారం స్కూల్ ప్యాకేజీలో భాగంగా సదరు పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థినులు, 12 మంది ఉపాధ్యాయుల తో కలిసి ఆమె మ్యూజియాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యార్థినులకు మ్యూజియంలోని ప్రతి విభాగాన్ని చూపిస్తూ, పాతతరం గిరిజనుల ఆచార వ్యవహారాలు, వారి సంస్కృతి, సాంప్రదాయాల గురించి వివరించారు. అనంతరం హెచ్ఎం రమ మాట్లాడుతూ.. మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఆదివాసీల వేట పరికరాలు, ఆయుధాలు, సంగీత వాయిద్యాలైన తబలా, డోలక్, సారంగి వంటివి విద్యార్థులకు వారి పాఠ్యాంశాల్లోని అంశాలను సులభంగా అర్థం చేసుకునేందుకు తోడ్పడతాయని తెలిపారు. అడవిలో లభించే కరక్కాయలు, ఇప్పపువ్వు, తేనె వంటి అటవీ ఉత్పత్తుల ప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు.



మ్యూజియం ప్రాంగణంలోని గిరిజన దేవతలు, చిన్నారుల క్రీడా స్థలం, బోటింగ్, సెల్ఫీ పాయింట్లు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని ఆమె కొనియాడారు. పాతకాలపు గిరిజన గృహాల నమూనాలు, పచ్చని గార్డెన్ విద్యార్థులకు విజ్ఞానంతో పాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయని, ఇంతటి చక్కని మ్యూజియాన్ని తీర్చిదిద్దిన ఐటీడీఏ పీవోకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి (డీఎస్ఓ) ప్రభాకర్ రావు, మ్యూజియం నిర్వాహకురాలు మాధవి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, టి. మాధవి, లక్ష్మి, పద్మ, కమల, శోభ, దేవి, సరళ, బి. మాధవి, లక్ష్మీ కాంతమ్మ, అనంతలక్ష్మి, శారద కుమారి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# మేడారం జాతర నిర్వహణలో సర్కారు ఘోర వైఫల్యం

- వై.సతీష్ రెడ్డి, రెడ్కో మాజీ చైర్మన్
- రీల్స్ కే పరిమితమైన పోలీసులు, మంత్రి..
- సౌకర్యాలను పట్టించుకోకపోవడంతో భారీగా ట్రాఫిక్ జాం...
- 20 నుండి 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి 6 నుండి 7 గంటల సమయం
- గద్దెల దగ్గరా భక్తులకు తప్పని తిప్పలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణలో కాంగ్రెస్ సర్కారు ఘోరంగా విఫలమైంది. పవిత్రమైన వన దేవతల జాతరను మంత్రి, పోలీసులు తమ రీల్స్, పబ్లిసిటీ స్పాట్ గా మార్చుకున్నారు. పని పక్కన పెట్టి మరీ పబ్లిసిటీ స్టంట్ లు చేస్తున్నారు. ఫలితంగా లక్షలాది మంది భక్తులు ఇబ్బందుల పాలవుతున్నారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చిన లక్షలాది మంది భక్తులకు బస్సులు లేవు. కనీసం అక్కడి భక్తులకు తాగడానికి నీళ్లు లేవు. మహిళలకు, చంటి పిల్లలకు ఎలాంటి సౌకర్యాలు లేవు. చంటి పిల్లలకు ఏదైనా సమస్య వస్తే చూడటానికి కనీసం డాక్టర్లు లేరు. పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ నియంత్రణపై ఫోకస్ పెట్టకపోవడం వల్ల కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జామ్ అయ్యింది. 20 నుండి 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి 6 నుండి 7 గంటల సమయం పడుతోంది. 40 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. అంటే ప్రయాణం ఎంత నరకంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

శుక్రవారం రోజు భక్తుల తాకిడి పెరగడంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. జాతర ప్రారంభం కాకముందే వచ్చి హడావుడి చేసి పోయారు. పోలీసులు కూడా అప్పటి నుండేసోషల్ మీడియాలో వీడియోలతో హల్చల్ చేశారు. కానీ తీరా ఇప్పుడు కోట్లాది మంది భక్తుల వచ్చే సమయంలో పూర్తిగా చేతులెత్తేశారు. మేడారంలో ఉన్న మంత్రి సీతక్క .. వచ్చే వీఐపీలను రిసీవ్ చేసుకుని, దర్శనం చేయించే పనిలో ఉంటున్నారు. ఐపీఎస్



అధికారులు కూడా వారిచుట్టూనే తిరుగుతున్నారు. వీఐపీలు లేనప్పుడు అక్కడే ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సేద దీరుతున్నారు. కానీ సాధారణ భక్తులను మాత్రం పట్టించుకోవడం లేదు. ట్రాఫిక్ నియంత్రణను పట్టించుకోవడంతో లేదు. దీంతో సాధారణ ప్రయాణికులే కాదు.. చాలామంది పోలీసు ఉన్నతాధికారులు కూడా 7నుండి 8 గంటల పాటు ట్రాఫిక్ లో చిక్కుకుపోయారు. మేడారంలో రీల్స్ చేస్తూ హడావుడి చేస్తున్న పోలీసులు.. మేడానికి వచ్చే మార్గంలో పరిస్థితులు.. ట్రాఫిక్ ఇబ్బందులపై ఫోకస్ పెట్టకపోవడంతోనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**గద్దెల దగ్గర అవే ఇబ్బందులు..**

ఎలాగోలా తిప్పలు పడి గద్దెల దగ్గరకు చేరినా.. అక్కడ కూడా అదే పరిస్థితి. ఏదో అభివృద్ధి చేశామని చెప్పుకున్న కాంగ్రెస్ సర్కారు.. భక్తులకుకొత్త తిప్పలు తీసుకొచ్చి పెట్టింది. మాస్టర్ ప్లాన్ పేరుతో.. గద్దెల దగ్గరకు వెళ్లేందుకు ఒకే మార్గాన్నిఏర్పాటు చేసింది. దీంతో గద్దెల దగ్గర భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడు కూడా ఇలాంటి దారుణ పరిస్థితులు చూడలేదు. పోలీసులు రీల్స్ కంటే కూడా రియల్ డ్యూటీపై ఫోకస్ పెట్టడంతో ప్రజలు సాఫీగా వచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించి పోయారు. కానీ ఇప్పుడు అటు పోలీసులు.. ఇటు మంత్రి.. అంతా రీల్స్ ..పబ్లిసిటీ స్టంట్లకు పరిమితం కావడంతో.. భక్తులు ఆగ్రహించి ఏకంగా మంత్రి వాహనంపైనే దాడి చేసే పరిస్థితి వచ్చిందంటే..జాతర నిర్వహణలోరేవంత్ సర్కారు ఏ స్థాయిలో విఫలమైందో అర్థం చేసుకోవచ్చు.



# బాధిత కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం

**జనగామ జనవరి 31 ( డిడి 9 వార్త)**

తరిగొప్పుల, మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన కాసర్ల రాణి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు మానవత్వం చాటుకున్నారు. శనివారం రోజున బాధిత కుటుంబానికి 50 వేల రూపాయలు తమ కుమార్తెలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావటి సుధాకర్ మాట్లాడుతూ.. గ్రామంలో ఇంకా ఎవరికైనా పేద కుటుంబాలకు జరుగుతే గ్రామ ప్రజలు ముందుకు వచ్చి తమకు తోచిన అంతా సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భాషబోయిన రాజు, కుంభం రమేష్, నీల కనకరాజు, బాల కుమార్, నీల నరసింహులు, కాటం నరేష్, భాష బోయిన నవీన్, బాల్రాజ్ , శ్రావణ్, సందీప్ , నరేష్, రాజు, ఐలయ్య నవీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలి

- బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశం

**భద్రాచలం, జనవరి 31 (డిడి9 వార్త)**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (CEO) సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, సబ్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. బూత్ స్థాయి అధికారులు (BLO) తప్పనిసరిగా ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించాలని, ఓటర్ల మ్యాపింగ్‌ను పక్కాగా పూర్తి చేయాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ తరపున బూత్ స్థాయి ఏజెంట్లను (BLA) వెంటనే నియమించుకునేలా చూడాలని తెలిపారు.

**క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతోంది: కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్, సబ్ కలెక్టర్ మినాలి శ్రేష్టతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సవరణ కార్యక్రమం వేగంగా జరుగుతోందని వివరించారు. బీఎల్ఓలు, సూపర్ వైజర్లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి పరిశీలిస్తున్నారని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఫారం 6 (కొత్త ఓటరు నమోదు), ఫారం 7 (తొలగింపు), ఫారం 8 (సవరణలు) దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ జాబితాను పారదర్శకగా రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాంజాతో ప్రాణాలకు ముప్పు

- సైబరాబాద్ పోలీసుల స్పెషల్ డ్రైవ్..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జనవరి31)...**

ప్రజలకు గాయాలు,ప్రాణనష్టం జరగకుండా నివారించే ముందస్తు లక్ష్యంతో వీధులు,చెట్లు,విద్యుత్ స్తంభాలు,భవనాలపై కోసిన, తెగి పడిపోయి ఉన్న మాంజాను గుర్తించి తొలగించేందుకు సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు .ఈ డ్రైవ్ లో ప్రజలు, వాకర్స్ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం.ఈ డ్రైవ్‌లో భాగంగా గచ్చిబౌలి, అమీన్ పూర్, పటాన్‌చెరు, కొల్లూరు, ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్‌ల పరిధిలో విస్తృతంగా ఈ స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టారు.ఈ క్రమంలో గచ్చిబౌలి పోలీసులు మూడు టీమ్ లు గా మారి కొండపూర్, మజీద్ బండ ప్రాంతాల్లో ప్రజల సహకారంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్లు, భవనాలు తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేశారు.ప్రమాదకర మాంజా ను వినియోగించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇలాపూర్ మైదానం, తులసివనం కాలనీలో 150 వాకర్లతో కలిసి దారాలను తొలగించారు. వీటి వాడకం చట్ట విరుద్ధమని, కొన్నా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించారు.పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మైత్రి గ్రౌండ్, సాకి చెరువు, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో స్థానికులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు.కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ రేడియల్ రోడ్డు, ఓజోన్ హైట్స్ గ్రౌండ్ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని రోడ్లపై ఉన్న గాజు నూలును తొలగించారు. ప్రాణాంతక పతంగి నూలు తయారీ, విక్రయించినా,నిల్వ ఉంచినా లేదా వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలను కోరారు.క్కడైనా మాంజా వేలాడుతూ కనిపిస్తే జాగ్రత్తగా దాన్ని తొలగించి డిస్పోజ్ చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు.



# భద్రాచలం గిరిజన మ్యూజియం అద్భుతం!

- మంత్రముగ్ధులైన ఫ్రాన్స్ దంపతులు
- వికీపీడియా ద్వారా తెలుసుకొని రాక.. పీవో రాహుల్‌కు ధన్యవాదాలు

**భద్రాచలం, జనవరి 31 (డిడి9 వార్త)**

భద్రాచలం ఐటిడిఏ (ITDA) ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తోంది. శనివారం ఫ్రాన్స్ దేశానికి చెందిన ఫిలిప్, ఖ్యాతి దంపతులు ఈ మ్యూజియాన్ని సందర్శించారు. వికీపీడియా వెబ్‌సైట్ ద్వారా ఈ మ్యూజియం విశేషాలను తెలుసుకున్న తాము, ప్రత్యక్షంగా చూడాలనే ఆసక్తితో ఇక్కడికి వచ్చినట్లు వారు పేర్కొన్నారు.

మ్యూజియంలో కొలువుదీరిన ఆదివాసీ తెగల అపురూప కళాఖండాలు, వారి జీవనశైలిని ప్రతిబింబించే నమూనాలను వారు ఆసక్తిగా తిలకించారు. ప్రతి వస్తువు వెనుక ఉన్న విశిష్టతను అధికారులను అడిగి తెలుసుకున్న ఈ విదేశీ జంట, గిరిజన సంస్కృతికి ఫిదా అయ్యారు. ఆదివాసీల అరుదైన చరిత్రను, సంప్రదాయాలను నేటి తరానికి తెలిసేలా ఇక్కడ మ్యూజియం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ అద్భుతమైన మ్యూజియాన్ని తీర్చిదిద్దిన ఐటిడిఏ పీవో రాహుల్ (IAS) కు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు








## ఘనంగా భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల
# పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సమ్మేళనం

- **కళాశాల అభివృద్ధికి రూ. 40 వేల విలువైన సామగ్రి విరాళం**

**భద్రాచలం, జనవరి 31 డిడి9 వార్త**

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం ఆదివారం నాటి మధుర స్మృతులతో పులకించిపోయింది. 197275 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తయి 50 వసంతాలు గడిచిన సందర్భంగా నిర్వహించిన 'ఆత్మీయ స్వర్ణోత్సవ సమ్మేళనం' అత్యంత వైభవంగా జరిగింది. దశాబ్దాల క్రితం విడిపోయిన మిత్రులంతా ఒకరినొకరు ఆత్మీయంగా హత్తుకుని, పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలి: ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు దశాబ్దాల తర్వాత కూడా తమ కళాశాలను గుర్తుపెట్టుకుని ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక వసతులు, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి ఆయన వివరించారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం సమకూరుస్తోందని ఆయన పేర్కొన్నారు.

**అమ్మ ఒడికి వెలకట్టలేని కానుక**

తాము చదువుకున్న కళాశాల పట్ల ఉన్న కృతజ్ఞతతో 197275 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒక ముందడుగు వేశారు. కళాశాల అవసరాల నిమిత్తం సుమారు రూ. 40,000 విలువైన వాటర్ మోటార్‌తో పాటు స్పీకర్లు, మైక్ సిస్టమ్‌ను ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధికి సహకరించిన పూర్వ విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, 197275 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. మధ్యాహ్నం విందు వినోదాలతో కార్యక్రమం సందడిగా సాగింది.

# మహబూబాబాద్ జిల్లాలో మునిసిపల్ ఎన్నికల నామినేషన్లు 306

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 31:**

మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లకు నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికలు-2026కు సంబంధించి మహబూబాబాద్ జిల్లాలో నామినేషన్ల దాఖలు కొనసాగుతోంది. జిల్లాలోని ఐదు అర్బన్ లోకల్ బాడీల పరిధిలో ఉన్న మొత్తం 98 వార్డులకు జనవరి 29 నాటికి 306 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

మునిసిపాలిటీ వారీగా చూస్తే మహబూబాబాద్ మునిసిపాలిటీలో అత్యధికంగా 113 నామినేషన్లు దాఖలయ్యాయి. కేసముద్రంలో 58, తొర్రూరులో 51, డోర్నకల్ లో 50, మరిపెడలో 34 నామినేషన్లు స్వీకరించారు.రాజకీయ పార్టీల వారీగా నామినేషన్లను పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ నుంచి 130 , భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి 101,భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుంచి 27, బహుజన సమాజ్ పార్టీ నుంచి 18 నామినేషన్లు దాఖలయ్యాయి. సీపీఐ(ఎం) నుంచి ఒక నామినేషన్ దాఖలైంది. స్వతంత్ర అభ్యర్థులు 22 మంది పోటీలో ఉన్నారు.

నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# నేడు భద్రాద్రిలో వైభవంగా 'గోదావరి హారతి'

- **మాఘ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు**
- **భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి -- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాచలం, జనవరి 31 (డిడి9 వార్త)**

మాఘ పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం భద్రాద్రిలోని గోదావరి స్నానఘట్టాల వద్ద 'గోదావరి హారతి' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఆయన గోదావరి కరకట్ట సమీపంలో నదీ హారతి నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, కార్యక్రమ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.

భక్తిభావం ఉట్టిపడేలా ఏర్పాట్లు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముక్కోటి ఏకాదశి ముగిసినప్పటి నుండి ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న నదీ హారతికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 5:00 గంటల నుండి 5:30 గంటల వరకు చిన్నారులతో భజన కార్యక్రమాలు, భక్తి గీతాలాపన ఉంటుందని తెలిపారు. అనంతరం అర్చక స్వాముల వేద మంత్రోచ్చారణలు, శ్రీసీతారామచంద్ర స్వామి నామస్మరణ మధ్య నదీ హారతి కన్నులపండువగా జరుగుతుందని వివరించారు. పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక క్రతువులో స్థానిక భక్తులతో పాటు జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేసేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు. భక్తుల ప్రశంసలు పొందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులను, నిర్వాహకులను ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఈఓ శ్రీనివాసరావు, దేవస్థానం ఈఈ రవీందర్, పురోహితులు రామావఝుల రవికుమార్, పవన్ కుమార్ శర్మ, అశోక్ కుమార్ శర్మ, సరస్వతి శిశుమందిర్ ఉపాధ్యాయులు, భద్రాద్రి క్లాత్ & రెడీమేడ్ అసోసియేషన్ సభ్యులు, భద్రాద్రి కా మహారాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# గుత్తేదారు నిర్లక్ష్యంతో ప్రజారోగ్యానికి ముప్పు

- **పదేళ్ల నిర్లక్షం – రూ.40 లక్షల సమాధి**

**మంథని ,జనవరి 31 (డిడి 9 వార్త):**

గ్రామాల పరిశుభ్రత,ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా గత కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైనేజ్ వ్యవస్థ,గత బి ఆర్ ఎస్ పాలకుల నిర్లక్ష్యానికి సమాధిగా మారింది. ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో సరైన పర్యవేక్షణ లేకపోవడం,పాలకులే డ్రైనేజ్‌లను పూడ్చివేయడంతో మురుగునీరుతో గ్రామ ప్రజలంతా అనారోగ్యాలతో ఆసుపత్రి పాలవుతున్నారు.గత పదేళ్లుగా అధికారంలో ఉన్న భారాస పాలకులు డ్రైనేజ్ నిర్వహణను పూర్తిగా విస్మరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గత పాలకులే డ్రైనేజ్‌లను పూడ్చివేయడంతో పాటు,వారి అనుచరులు కూడా నీరు బయటకు వెళ్లకుండా మట్టితో పూడ్చి అడ్డంకులు సృష్టించడంతో ఎక్కడికక్కడే నీరు,చెత్త చెదారం జమై డ్రైనేజీలు దోమలకు ఆవాసాలుగా మారి నిరుపేద గ్రామస్తులను రోగాల బారిన పడి లక్షలాది రూపాయలు ఆసుపత్రిలో ఖర్చు చేయాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.మాజీ ప్రజాప్రతినిధులు కావడంతో వారు అధికారులతో సన్నిహితంగా ఉండడం వల్ల ప్రజల గోడును చెప్పుకున్న అధికారులే ఇంకుడు గుంతలు కట్టుకుంటే డ్రైనేజీ సమస్య ఉండదని దాట వేస్తున్నారని, పైగా డ్రైనేజీ సిల్క్ ను తొలగించాలని చెబితే పోలీసులతో సైతం బెదిరించిన సంఘటనలు ఉన్నాయని గ్రామస్తులు మొరపెట్టుకున్నారు.అప్పట్లో పనులు చేపట్టిన గుత్తేదారు మధ్యలోనే పనులు వదిలివేయడంతో డ్రైనేజ్ నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయిందని అంటున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజాధనం వృధా కాకుండా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో పూడ్చివేసిన డ్రైనేజీలను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి

**మంథని, జనవరి 31 (డిడి 9 వార్త)**

రాష్ట్రస్థాయి పోటీల్లో యువత రాణించాలి అని కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ పోటీలను ఎంపీడీవో సాదినేని ప్రియాంక, తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎస్సై కొట్టె ప్రసాదు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇందులో ఎంపికైన వారిని మంథని నియోజకవర్గస్థాయి లో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పట్టుదలతో ఆడితే ఓటమి అనేది జరగదని గెలుపు మనవశమైతుందని విజయకుమార్ స్పష్టం చేశారు. ప్రతి యువత ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొనాలని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే గెలుపు మన ముంగిట్లోకి వాలుతుందని స్పష్టం చేశారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రేణుక కవిత పాల్గొన్నారు.





## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త తీసుకున్నాం

**మంథని, జనవరి 31 (డిడి 9 వార్త):**

శ్రీ సమ్మక్క సాలమ్మ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాం అని ఎస్సై కొట్టి ప్రసాద్ అన్నారు. విధులు నిర్వహించిన వారిని ఎస్సై కొట్టే ప్రసాద్ అభినందించారు. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఈనెల 27 నుండి ప్రారంభమైన జాతరకు గాను మా పోలీసు సిబ్బందితో పాటు సింగరేణి ఎస్ అండ్ పిసి & సోలార్ సెక్యూరిటీ తమ విధులను నిర్వహించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. పోలీస్ శాఖ నుండి ఏ ఎస్ ఐ లు భూక్య బాలాజీ నాయక్, ఖలీల్ ఖాన్, పోలీసు శాఖ వారు జంగిలి రమేష్, దాసి సతీష్, శ్రీనివాస్, శ్రీలత, అలాగే సింగరేణి ఎస్ అండ్ పిసి యాకూబ్ జాని, మద్దూరి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, గరిగంటి సంతోష్, పిడుగు రాజ్ కుమార్, బి .సుధాకర్, సోలార్ సెక్యూరిటీ సిబ్బంది ఏలువాక వెంకన్న, ఎం సత్యనారాయణ, కేఎం రవికుమార్, బండి తిరుపతి, సంఘ మహేష్ లు తమ విధులకు న్యాయం చేశారని ఎటువంటి గొడవలు కాకుండా వారు నిరోధించారని పేర్కొన్నారు. తల్లి సారమ్మ తెచ్చే సమయంలో తాను వెంట ఉండి యువకులను ప్రోత్సహిస్తూ సార్లమ్మ తల్లిని తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో గత నాలుగు రోజులుగా జాతర ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని పేర్కొన్నారు.



## అందరి మన్ననలు పొందేవారే ఉపాధ్యాయులు

- **ఎం.ఈ.ఓలు ఎనగందుల కొమురయ్య, జింక మల్లేశం**

**మంథని, జనవరి 31(డిడి 9 వార్త);**

అందరి మన్ననలు పొందేవారే ఉపాధ్యాయులని రామగిరి మండల ఎం.ఈ.ఓ ఎనగందుల కొమురయ్య, రామగుండం ఎం.ఈ.ఓ జింక మల్లేశం అన్నారు. రామగిరి మండలం చందనాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ అస్సిటెంట్ ఓడ్నాల ప్రశాంత రాణికొండు రవీందర్ రావు పదవి విరమణ సందర్భంగా శనివారం వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 42 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించే వారు తక్కువగా ఉంటారని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ అనేది సహజమని తదనంతరము ఆరోగ్యం కాపాడుకుంటూ "ప్రశాంత" జీవనం గడపాలని ప్రశాంత రాణీ ని వారు కోరారు. స్థానిక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం.లక్ష్మి, సర్పంచ్ కొండా మంజులశ్రీనివాస్, పల్లె ప్రతిమ పీవీరావు(రత్నాపూర్), ఎర్రవెల్లి కృష్ణ వేణినరేష్ రావు(దుబ్బా పల్లి), కాంగ్రెస్ మండల కన్వీనర్ పేరల.ఉమ మహేశ్వర రావు,తో పాటు ఉపాధ్యాయులుమల్లేశం, రాచర్ల శ్రీనివాస్,నరేష్, వెంకటేశ్వర్ రావు, బుర్రి శ్యామ్, హిందీ.సారయ్య, అంజనీ కుమార్, రవీందర్ రెడ్డి, నరేందర్, నాగరాజు, స్వరూప,నిర్మల మేరీ,అన్నపూర్ణ,పూర్ణచందర్, డాక్టర్ కొండు మౌనిక,కొండు అభినవ్,కెక్కర్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీఅశ్వారావుపేటలో జోరుగా మున్సిపల్ ఎన్నికల ప్రచారం

- **తెలుగుదేశం పార్టీ బలపరిచిన BRS పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గడప గడపకు ప్రచారం చేసిన మాజీ MLA మెచ్చా నాగేశ్వరరావు**

**అశ్వరావుపేట: జనవరి 31 (డిడి 9 వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ తెలుగు దేశం పార్టీ బలపరిచిన BRS పార్టీ 21 మరియు 22వ వార్డుల అభ్యర్థుల విజయార్థం అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ మెచ్చా నాగేశ్వరరావు గారు చైర్మన్ అభ్యర్థి కాసాని పద్మ గారితో కలిసి ముమ్మరంగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ 21వ వార్డు అభ్యర్థులైన ఏలేటి పార్వతి, మరియు 22వ వార్డ్ అభ్యర్థి జుజ్జు వరపు శ్రీరామ్మూర్తిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ప్రచారంలో భాగంగా మెచ్చా నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని. అభివృద్ధి కేవలం BRS తో సాధ్యమని, మున్సిపాలిటీ పురోభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.



## ప్రాణదాతలుగా నిలిచిన 'మదర్ థెరిస్సా' స్వచ్ఛంద సంస్థ సభ్యులు

- **అర్ధరాత్రి వేళ చిన్నారికి, గర్భిణీకి రక్తదానం**
- **అర్ధరాత్రి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటి యువతకు ఆదర్శంగా నిలిచిన ట్రస్ట్ సభ్యులు కిశోర్ , నవీన్ కుమార్**

**భద్రాచలం, జనవరి 31 (డిడి9 వార్త )**

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ భద్రాచలం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. చింతూరు మండలం నర్సింగ్‌పేట గ్రామానికి చెందిన సోడి రంజోత దంపతుల నాలుగు రోజుల పాప అనారోగ్యంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలోని ఎస్ఎన్‌సీయూ (SNCU) విభాగంలో చికిత్స పొందుతోంది. పాప రక్తకణాల సంఖ్య గణనీయంగా పడిపోవడంతో పరిస్థితి విషమించింది. అత్యవసరంగా 'ఏ పాజిటివ్' రక్తకణాలు కావాలని వైద్యులు సూచించారు.

అర్ధరాత్రి వేళ ఎక్కడా రక్తం దొరక్కపోవడంతో ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులు ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళిని సంప్రదించారు. పరిస్థితి తీవ్రతను గమనించిన ఆయన వెంటనే స్పందించి, ట్రస్ట్ సభ్యుడు కిషోర్ ద్వారా అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో రక్తదానం చేయించారు. సకాలంలో రక్తం అందడంతో చిన్నారి ప్రాణాపాయం నుంచి బయటపడింది.

గర్భిణీకి అండగా....





మరో ఘటనలో, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన గర్భిణీ ఎం. జ్యోతి తీవ్ర రక్తస్రావంతో లేబర్ వార్డులో చేరారు. ఆమెకు అత్యవసరంగా రక్తం అవసరం కాగా, ట్రస్ట్ సభ్యుడు నవీన్ కుమార్ ముందుకు వచ్చి 'ఓ పాజిటివ్' రక్తాన్ని దానం చేశారు.

అర్ధరాత్రి వేళ సైతం పిలుపునందుకుని ప్రాణదాతలుగా నిలిచిన కిషోర్, నవీన్ కుమార్‌లను, ట్రస్ట్ నిర్వాహకులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. తమకు అండగా నిలిచిన ట్రస్ట్ సభ్యులకు బాధితుల బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్జీ–1 డిప్యూటీ సూపరింటెండెంట్ నాగేశ్వర చారి పదవీ విరమణ

- **జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానం**
- **డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విశిష్ట సేవలు**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 31 (డిడి9 వార్త):**

రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయం పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లలో 37 సంవత్సరాల పాటు సేవలందించిన తిప్పర్తి నాగేశ్వర చారి శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్ ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ

..., తిప్పర్తి నాగేశ్వర చారి క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ అందరి మన్ననలను పొందారని ప్రశంసించారు. పదవీ విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ ఆ దశను ఎదుర్కోవాల్సిందేనని పేర్కొంటూ, ఆయన శేషజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సంస్థకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

అనంతరం జీఎం కార్యాలయానికి చెందిన వివిధ విభాగాల అధికారులు, కుటుంబ సభ్యులు తిప్పర్తి నాగేశ్వర చారిని శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జీఎం ఓఎస్‌డీ చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ ప్రతినిధి పద్మ, సీఐఎంఓఏ ప్రతినిధి క్రాంతికుమార్, సీనియర్ పీఓలు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, అధికారులు మెహనరావు, సురేష్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు దేవచారి, రమేష్, సంతోష్, అనిత, దివ్యా రెడ్డితో పాటు అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కొట్టే నాగ సునీతకు భారీ మెజార్టీతో విజయం అందించాలి – ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వారావుపేట:జనవరి 31( డిడి 9వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఐదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టే నాగ సునీత గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు అశ్వారావుపేట భవిష్యత్ అభివృద్ధికి కీలకమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఐదవ వార్డులో ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి గల్లీ, ప్రతి వీధి సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మమేకమై మాట్లాడటం, వారి బాధలను వినడం తనకు ఎప్పుడూ ముఖ్యమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ప్రచార సమయంలో వార్డు ప్రజలు త్రాగునీటి సమస్య, సీసీ రోడ్ల లేమి, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, వీధి దీపాల కొరత, పారిశుధ్య లోపాలు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జారె ఆదినారాయణ గారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని, మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఐదవ వార్డును అభివృద్ధిలో ముందుండే వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ. మాట ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ ఇది. ఐదవ వార్డులో అభివృద్ధి జరగాలంటే ప్రజలకు అందుబాటులో ఉండే, ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండే నాయకత్వం అవసరం. అలాంటి నాయకురాలిగా కొట్టే నాగ సునీత గారు నిలుస్తున్నారు. ఆమెకు మీరు ఇచ్చే ఒక్క ఓటు వార్డు అభివృద్ధికి పునాది అవుతుంది అని అన్నారు.

అలాగే మహిళలు, పేదలు, యువత, వృద్ధుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎమ్మెల్యే వివరించారు. మహిళలకు ఆర్థిక భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి పరిష్కరించే పాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు.

ప్రచార కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేతో తమ సమస్యలను పంచుకున్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. యువత కూడా ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు.

ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, కోలా లక్ష్మీనారాయణ, తాడేపల్లి రవి, వెలుపల సత్యనారాయణ, ఎస్ కే రెహమద్, తాళం సూరి, జల్లిపల్లి దేవరాజ్, ఎస్కే షరీఫ్, లింగిశెట్టి వెంకటేశ్వరావు, నల్లబోతుల నాగు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు, యూత్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వన దేవతలు వన ప్రవేశం

- **సమ్మక్కను చిలకలగుట్టకు తరలించిన పూజారులు...!**
- **సారలమ్మ కన్నెపల్లి గుడికి చేరిక...!**
- **పగిడిద్దరాజు పూనుగొండ్లకు...**
- **గోవిందరాజు కొండాయికి**
- **ప్రత్యేక పూజలతో దేవతలకు ఘన వీడ్కోలు...!**
- **అంగరంగ వైభవంగా మేడారం మహాజాతర...!**



**ఏటూరునాగారం క్రైం, జనవరి 30,(డిడి9 వార్త ):**

"వెళ్లొస్తవమ్మా... దీవించవమ్మా..." అంటూ లక్షలాది మంది భక్తులు సమ్మక్క-సారలమ్మ దేవతలకు శనివారం వీడ్కోలు పలికారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగిన మేడారం మహాజాతర శనివారం దేవతల వనప్రవేశంతో ఘనంగా ముగిసింది.

28, 29, 30, 31 తేదీల్లో నిర్వహించిన ఈ మహాజాతర తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా విశేష ఆకర్షణగా నిలిచింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ తదితర రాష్ట్రాల నుంచి వేలాది వాహనాల్లో భక్తులు తరలివచ్చి దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు.

ప్రముఖులు పెద్ద ఎత్తున రావడం ఇదే తొలిసారి అని స్థానికులు పేర్కొన్నారు. దేవతలను స్మరించుకుని తరించిపోయారు.

**చివరిరోజు జంపన్నవాగులో పుణ్యస్నానాలు**

మహాజాతర చివరిరోజున జంపన్న వాగులో భక్తులు భారీగా పుణ్యస్నానాలు చేశారు. తనివితీరా వాగులో మునిగి పులకరించారు. హైమాస్ లైట్ల వెలుతురులో వాగు ప్రాంతం భక్తిసంద్రంగా మారింది.

భక్తుల భద్రత కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, పోలీసు సిబ్బంది ఆహర్నిశలు సేవలందించారు.

**దేవతల వనప్రవేశం... ప్రత్యేక పూజలు**

శనివారం సమ్మక్క-సారలమ్మతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న దేవుడిని పూజారులు తిరిగి వనప్రవేశం చేశారు.

- సమ్మక్కను చిలకలగుట్టకు
- సారలమ్మను కన్నెపెల్లిగుడికి
- పగిడిద్దరాజును పూనుగొండ్లకు
- గోవిందరాజును కొండాయికి తరలించారు.

పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతలు గ్రామాలకు చేరుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమంలో పూజారులు మునెందర్, కృష్ణయ్య, వసంతరావు స్వామి, బోజారావు, జనార్దన్, రాణారమేష్, సురేందర్, కాకసారయ్య, కిరణ్, అమృత, కాక వెంకటేశ్వర్లు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. చివరిరోజైన శనివారం భక్తులు మనసారా మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు ప్రముఖులు దేవతలకు నిలువెత్తు బంగారం, తులాభారం సమర్పించారు. జాతర ప్రాంగణం ప్రపంచం నలుమూలల చూపును ఆకర్షించింది. పొరుగుదేశాల నుంచీ భక్తులు తరలివచ్చారు. దారులన్నీ మేడారం వైపే నడిచాయి. మేడారం జాతర ఊరూరా పండుగగా మారి, తెలంగాణకు అంతర్జాతీయ కీర్తిని తీసుకొచ్చింది.



# క్రీడాకారులను అభినందించిన సర్పంచ్

**మంథని జనవరి 31 (డిడి 9 వార్త);**

కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు క్రీడాకారులను శనివారం అభినందించి శాలువాతో సత్కరించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో గ్రామస్థాయి సీఎం క పోటీల్లో పాల్గొన్న గుండారం క్రీడాకారులు గుర్రాల వంశీ, నాయిని మణికంఠ, పిడుగు అజయ్, గాదే అంజిత్ లను అభినందించి గుండారం పెద్దమ్మ ఆలయంలో ఘనంగా సన్మానించారు. వీరు నలుగురు మండల స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 3న మంథనిలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారు. మండల స్థాయిలో రాణించి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో రాణించాలని సర్పంచ్ పోచారం కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్, గుర్రాల రాకేష్, పిడుగు సంజయ్, తదితరులు పాల్గొన్నారు.




# ఇంటి పన్ను నల్లా పన్నులు పాత బకాయిలు వసూళ్లు కోసం 50 శాతం బారి రేయితీ

**జనగామ జనవరి 31 (డిడి 9 వార్త)**

ఇంటి పన్ను, నల్లా పన్నులపై ప్రజలకు అవగాహన ఇంటి పన్ను, నల్లా పన్నులు చెల్లించకపోతే జరిమానాలు విధించనున్న నేపథ్యంలో ధర్మ సాగర్ మండలం ముప్పారం గ్రామపంచాయతీ గుంటిపల్లి రేణుక సర్పంచ్ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కర పత్రాలను విడుదల చేస్తూ ప్రజలకు పన్నుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ఇంటి పన్ను, నల్లా పన్నులు గ్రామాభివృద్ధికి కీలకమని, వీటి ద్వారా త్రాగునీరు, పారిశుధ్యం, రహదారులు వంటి మౌలిక వసతులు మెరుగుపడతాయని తెలిపారు. ఇప్పటివరకు పన్నులు చెల్లించని వారు వెంటనే బకాయిలను తీర్చాలని, ఆలస్యం చేస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంటి పన్ను, నల్లా పన్నుల వసూళ్ల లక్ష్యంగా 50 శాతం భారి రాయితీ అందుబాటులో ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులు పాల్గొని అవగాహన పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఫిబ్రవరి 1st నుంచి 15th వరకు బకాయిలు పూర్తిగా చెల్లించిన వారికీ 50శాతం రాయితితో పాటు 20 వ తేదీన లక్కీ డ్రా ఉంటుందన డ్రాలో పేరు వచ్చిన వారికి రు 5000 నగదు అధింస్తామని గ్రామస్థులు అధిక సంఖ్యలో వచ్చి తమ బకాయిలను చెలించి రాయితీ పొంది గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇకార్యక్రమం లో ఉప సర్పంచ్ కుమార స్వామి పంచాయితీ కార్యదర్శి నరేష్, ప్రణిత, సలీమ్, యాదగిరి, వేణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రంలో ఆరాచక పాలక సాగిస్తున్న కాంగ్రెస్

- **ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి - ఎమ్మెల్సీ తాతా మధు**

**డిడి9 వార్త జనవరి31 ఖమ్మం బ్యూ-రో(కారేపల్లి) :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షను తుంగలో తొక్కి ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ ఆరాచక పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ, బీఆరఎస్ జిల్లా కార్యదర్శి తాత మధు ఆరోపించారు. శనివారం కారేపల్లి క్రాస్ రోడ్ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ఏ హామీని సక్రమంగా అమలు చేయని రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదారి పట్టించటానికి ఫోన్ టాపింగ్ పేరుతో తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై కక్షకట్టి వేధింపులకు పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో రైతులకు సక్రంగా యూరియా అందించలేని చాతగాని ప్రభుత్వముందన్నారు. రైతులకు రైతుభరోసా ఇవ్వక, రుణమాఫీ చేయక, ఖరీఫ్ బోనస్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం పోయి, రక్షస రాజ్యం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక చర్యలకు వ్యతిరేకంగా బీఆరఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల,నియోజకవర్గ, జిల్లా,పట్టణ కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు, రాస్తారోకోలు, మోటార్ బైక్ ర్యాలీలు, దిష్టిబొమ్మల దహనం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలనుకోరారు. ఈ సమావేశంలో వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, బీఆరఎస్ పార్టీ జిల్లా నాయకుడు ముత్యాల వెంకటప్పారావు, నాయకులు సిద్ధంశెట్టి నాగయ్య, షేక్ ఖాజావలి, షేక్ పాషా, షేక్ సైజన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన

- **డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు శరవేగంగా సాగుతున్న పనులు**
- **విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం భారీగా నిర్వహిస్తా.. తోటమల్ల గోపాలరావు**

**చర్ల, జనవరి 31( డిడి 9 వార్త)**

చర్ల మండలంలో గొంపల్లి గ్రామ పంచాయతీలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామస్తులు దాతలు సహాయ సహకారాలతో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఇప్పటికే విగ్రహన్ని సిద్ధం చేశామని త్వరలోనే మిగిలిన పనులు సైతం పూర్తి చేసి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవాన్ని భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు, ప్రముఖులు, అధికారులు వ్యాపారులు, రాజకీయ నాయకులు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. కమిటీ నిర్వాహకులు తోటమల్ల గోపాలరావు, బయ్యా వెంకటేశ్వర్లు, తోటమల్ల రవి, గండూరి వెంకటేశ్వర్లు, కొంగురి మురళి, మేడబత్తిని గోవర్ధన్, బోగాల చందు, కొంగూరి రాజ, తోటమల్ల చందు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మేడారానికి ట్రాఫిక్ నియంత్రణ ఏది..?

- **-భక్తుల ఆగ్రహం**
- **తాడ్వాయి–మేడారం అడవిలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్...!**
- **ఒక వాహనం ఆగితే... గంటల తరబడి వాహనాలు నిలిచిపోతాయి ...!**
- **శనివారం మేడారం సమీపంలోనే ఆగిన వందల బస్సులు...!**
- **పోలీసుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం...!**
- **రాత్రివేళ అడవిలో పిల్లలతో అవస్థలు... ఎవరు బాధ్యత..?**



**ఏటూరునాగారం క్రైం ,డీడీ9 వార్త ,(జనవరి 30)**

మేడారం మహాజాతరకు తరలివచ్చే లక్షలాది భక్తులకు ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం తీవ్ర ఇబ్బందులకు దారితీస్తోందని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. "ఇదేనా ట్రాఫిక్ మేనేజ్‌మెంట్..?" అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మూడవ రోజు శుక్రవారం భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. బస్సులు, ప్రైవేట్ వాహనాల సంఖ్య పెరగడంతో రహదారులపై రెండు లైన్లలో వాహనాలు నిలిచిపోయాయి. ములుగు నుంచి పస్ర వరకు కొంత మేర లైన్ క్లియర్ చేసినా, తాడ్వాయి నుంచి మేడారం మధ్య అడవి మార్గంలో పరిస్థితి మరింత దారుణంగా మారింది.

ఒక వాహనం మధ్యలో ఆగితే మిగతా వాహనాలన్నీ నిలిచిపోతున్నాయి. వాటిని క్లియర్ చేయడానికి గంటల తరబడి సమయం పడుతోంది. దీంతో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది.

శనివారం మేడారం సమీపంలోనే ఆగిన వందల బస్సులు

మేడారం సమీపంలో వందలాది ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడం భక్తులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఒక వైపు ఆర్టీసీ బస్సులు, మరో వైపు ప్రైవేట్ వాహనాలు రావడంతో ఎక్కడ వాహనం ఆగినా మొత్తం రహదారి స్తంభించిపోతోంది.

భక్తులు "ఇదెక్కడి ట్రాఫిక్ నియంత్రణ?" అంటూ పోలీసుల వ్యవహారంపై సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్నారు.

**జాతర అనంతరం కూడా తగ్గని భక్త ప్రవాహం**

జాతర ముగింపు దశకు చేరినా శుక్రవారం మొక్కుబడులు చెల్లించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. గద్దెలు, జంపన్నవాగు, జాతర రహదారులన్నీ కిటకిటలాడాయి.

శనివారం వనప్రవేశం జరిగినప్పటికీ భక్తప్రవాహం తగ్గలేదు. "కట్టలు తెంచుకుని వచ్చినట్లుగా జనాలు వస్తున్నారు" అని స్థానికులు తెలిపారు.

చివరి రోజున ఇలాంటి ఇబ్బందులు ఎన్నడూ ఎదురుకాలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పర్యవేక్షణ ఎక్కడ..? అధికారులపై ప్రశ్నలు**

పస్ర నుంచి తాడ్వాయి వరకు, అలాగే మేడారం నుంచి తాడ్వాయి వరకు పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది, ఆర్టీసీ అధికారులు ఉన్నప్పటికీ వాహనాలు ఆగకుండా చూడడంలో విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

"జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్డీఓ, ఆర్టీసీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏమైంది?" అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

అడవిలో నిలిచిపోయిన వాహనాలు... రాత్రివేళ పరిస్థితి దారుణం

పగటిపూట అయినా తాగునీరు సమకూర్చుకోవచ్చని, కానీ రాత్రివేళ అడవిలో వాహనాలు నిలిచిపోతే పరిస్థితి ఏంటి? అని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

"పిల్లలు ఆకలితో అలమటించాలా..? అడవిలో మా పరిస్థితి ఎవరు చూస్తారు?" అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

మేడారం వంటి అంతర్జాతీయ స్థాయి మహాజాతరలో ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా లేకపోవడం భక్తుల ఆగ్రహానికి కారణమవుతోంది. అధికారులు తక్షణమే సమర్థవంతమైన ట్రాఫిక్ ప్లాన్ అమలు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# ప్రపంచంలోనే మేడారం ఘనకీర్తి చాటుతోంది...!

- **వనదేవతల మహాజాతరపై ప్రపంచం దృష్టి...!**
- **సీతక్క కృషితోనే ఈ అభివృద్ధి సాధ్యం...!**
- **ప్రభుత్వ నిధులతో చరిత్రలో నిలిచేలా పనులు...!**
- **కాంగ్రెస్ నేత మడె పూర్ణిమ**
- **డీఎం అండ్ హెచ్‌ఓ సాంబశివరావు కుటుంబసమేతంగా దర్శనం**

**ఏటూరునాగారం క్రైమ్,జనవరి 30 (డీడీ9 వార్త):**

మేడారం వనదేవతల మహాజాతర ప్రపంచవ్యాప్తంగా ఘనకీర్తి చాటుతూ భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది.నాలుగు రోజుల పాటు అట్టహాసంగా సాగిన ఈ మహాజాతర శనివారం దేవతల వనప్రవేశంతో ముగిసింది.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకురాలు మడె పూర్ణిమ మేడారాన్ని సందర్శించి సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే డీఎం అండ్ హెచ్‌ఓ సాంబశివరావు కూడా కుటుంబసమేతంగా దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ప్రతి జాతరకు కుటుంబంతో రావడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

మడె పూర్ణిమ మాట్లాడుతూ, మేడారం గద్దెల అభివృద్ధి పనులు ఎంతో అద్భుతంగా జరిగాయని అన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయం ప్రతిబింబించే విధంగా నిర్మాణాలు ఉండటం ఎంతో హర్షణీయమని పేర్కొన్నారు.

సీతక్క కృషి వల్లనే ఈ అభివృద్ధి సాధ్యమైందని, ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో ముఖ్యమంత్రి కూడా ఈ మహాజాతర చరిత్రలో నిలిచిపోయేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు.

మేడారం జాతరతో ప్రపంచ దేశాల దృష్టి తెలంగాణపై పడిందని, భక్తులు, ప్రముఖులు, విదేశీ సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారని పేర్కొన్నారు.



పూజారి సిద్దబోయిన సురేందర్, నిర్మల మాట్లాడుతూ న్యూజిలాండ్‌కు చెందిన భక్తుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ రాష్ట్ర అసోసియేట్ సెక్రటరీ మడె భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.